ప్రజాశక్తి
శనివారం 6 ఏప్రిల్ 2024
5
తూర్పుగోదావరి

జిల్లాలో 94.25 శాతం పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లా పరిధిలోని 19 మండలాలు, 3 మునిసిపాలిటీలకు చెందిన 2,43,831 మంది సామాజిక భద్రత పింఛనుదారుల్లో 2,29,813 మందికి 94.25 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో ఉన్న మొత్తం 2,43,831 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.72,39,79,500 అందజేయాల్సి ఉండగా గురువారం రాత్రి 8 గంటల వరకు 2,29,813 మందికి రూ.69,08,58,000 95.44 శాతం పంపిణీ చేసినట్లు తెలిపారు. లేవలేని స్థితిలో ఉన్న, 40 శాతం అంగవైకల్యం పైబడి ఉన్న పిడబ్ల్యుడి పెన్షన్ దారులకు వారి ఇంటి వద్దనే పెన్షన్ నగదు మొత్తాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

కంపెనీకి లాభాలు.. కార్మికులకు నష్టాలు..

- ఎపి పేపరు మిల్లులో 4వ రోజు కార్మికుల సమ్మె
- ఉలుకూ పలుకూ లేని వైసిపి, టిడిపి



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కంపెనీ యాజమాన్యానికి లాభాలు, కార్మికులకు నష్టాలకు ఆంధ్రా పేపర్ లిమిటెడ్ వేదికగా మారింది. తూర్పు గోదావరి జిల్లాలో భారీ పరిశ్రమల్లో ఒకటైన ఎపి పేపరు మిల్లులో కార్మిక చట్టాలకు యథేచ్ఛగా తూట్లు పడుతున్నాయి. అయినప్పటికీ ఉన్నతాధికారులు కనీస జోక్యం చేసుకోకపోవడం పలు విమర్శలకు దారి తీస్తోంది. ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం 2017లో కార్మికులతో చేసిన వేతన ఒప్పందం 2020 జూన్‌తో ముగిసిన విషయం విదితమే. గడిచిన నాలుగేళ్లలో ప్రతి ఏటా రూ.200 కోట్ల చొప్పున సుమారు రూ.800 కోట్లు పైగా లాభాలు ఆర్జించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. చట్టరీత్యా కార్మికులకు వేతన ఒప్పందం చేయకపోవడంతో గడిచిన నాలుగేళ్లలో కార్మికులకు అక్షరాలా సుమారు రూ.40 కోట్ల మొండి చేయి చూపించింది. ఇప్పటికైనా వేతన ఒప్పందం చేయాలని వేడుకుంటున్నా అప్రజాస్వామికంగా వ్యవహరించడం ఆ సంస్థ నిరంకుశత్వాన్ని దర్పణం పడుతోంది. వేతన ఒప్పందం చేసుకోవాలని కార్మిక శాఖ అధికారులు సూచించినప్పటికీ యాజమాన్యం ముందుకు రాకపోవటంతో కార్మికులు సమ్మెబాట పట్టారు. నేటితో నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. సుమారు 2500 మంది కార్మికులు ఐక్యంగా 11 సంఘాలుగా చేపట్టిన ఈ ఆందోళనలపై అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నేతలు ఉలుకూ పలుకూ లేకపోవటం జిల్లా ప్రజలను విస్మయానికి గురి చేస్తోంది. కార్మికులు చేపట్టిన ఆందోళనలకు వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు తెలిపాయి.

8వ తేదీన జెసిఎల్ ఆధ్వర్యాన చర్చలు

ఎపి పేపరు మిల్లు కార్మికులు సమ్మెలో ఉన్నారు. ఈ నెల 8న మరోసారి జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆధ్వర్యంలో చర్చలు నిర్వహించనున్నాము. 11 కార్మిక సంఘాల నుంచి ఒక్కో సంఘం నుంచి ఒక్కో ప్రతినిధి రావాలని కోరాము. యాజమాన్య ప్రతినిధులు ఈ చర్చల్లో పాల్గొననున్నారు. ఇప్పటి వరకూ దశల వారీగా కొంత మేరకు చర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో మరోసారి చర్చలు జరపనున్నాము.

- బిఎస్ఎం వల్లి,
అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్.

నాలుగో రోజుకు చేరిన సమ్మె

ఈ నెల 2న చేపట్టిన సమె నాలుగో రోజుకు చేరుకుంది. పేపరు మిల్లు యాజమాన్యం అవలంబిస్తున్న నిరంకుశ విధానాలపై కొంత కాలంగా కార్మిక సంఘాలు ఆందోళన తెలుపుతున్నాయి. గుర్తింపు సంఘం యాజమాన్యంతో వేతన ఒప్పందం, ఇతర సమస్యల చర్చలు జరిపి ఒప్పందానికి వస్తుంది. వేతన ఒప్పందం ప్రతి 3 1/2 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. నాలుగేళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో పర్మినెంట్ కార్మికుల నూతన వేతన ఒప్పందం కూడా పెండింగ్‌లో ఉండి పోయింది. పాత వేతన ఒప్పందం 2020 జూన్‌లో పూర్తయ్యింది. నాలుగేళ్లు గడిచినా కొత్త వేతన ఒప్పందం జరగక పోవడంతో ఒక్కో కార్మికునికి నెలకు రూ.11,000 చొప్పున 700 మందికి నెలకు రూ.77 లక్షలు గడిచిన నాలుగు సంవత్సరాల్లో రూ.36.96 కోట్లు నష్టపోయారు. 2020 జనవరి, ఫిబ్రవరిలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రక్రియ ప్రారంభించారు, కోవిడ్ వ్యాప్తిని సాకుగా చూపి ఎన్నికలు వాయిదా వేశారు. తాజాగా పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పటికీ యాజమాన్యం ముందుకు రాకపోవడం విమర్శలకు దారితీస్తోంది. పేపరు మిల్లు యాజమాన్యం కార్మిక చట్టాల ఉల్లంఘనకు వేతన ఒప్పందం ఒక ఉదాహరణ మాత్రమే. కార్మికుల తొలగింపులు, పరంపర పేరుతో ఉద్యోగాలు కల్పన, ఉత్పత్తి విభాగంలోనూ కాంట్రాక్టు కార్మికులతో భర్తీ వంటివి అనేకంఉన్నాయి.

ఉలుకూ, పలుకూ లేని టిడిపి, వైసిపి

తాజాగా 2024 సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగిన విషయం విదితమే. పేపరు మిల్లులో పని చేసే కార్మికులు రాజమహేంద్రవరం నగరం, రూరల్, రాజానగరం నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావం చేయగలరు. గతంలో ఇక్కడ కార్మిక సంఘాలలో కీలకంగా పనిచేసిన వారు క్రియాశీల రాజకీయాల్లోనూ రాణించారు. అటువంటి పోరాట చరిత్ర పేపరు మిల్లు కార్మికుల సొంతం. ఆంధ్రా పేపర్ మిల్‌లో రాజమండ్రి విభాగంలో 700 మంది పర్మినెంట్ కార్మికులు, 1300 మంది కాంట్రాక్టు కార్మికులు (కార్డ్ హోల్డర్స్) మరో 1000మంది కార్డ్ లేని కాంట్రాక్టు కార్మికులు మొత్తం కలిపి సుమారుగా 3000 మంది పని చేస్తున్నారు. కడియం విభాగంలో పర్మినెంట్ కార్మికులు 300 మంది, ట్రైనీలు 130 మంది, కాంట్రాక్టు కార్మికులు దాదాపు 900 మంది ఉన్నారు. కార్మికులు వారి కుటుంబాలు, బంధువులు, స్నేహితులతో పాటు ఇతర కార్మిక సంఘాలను ఐక్యం చేస్తే అభ్యర్థుల తలరాతలు మారతాయని స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో అధికార, విపక్ష పార్టీల నేతలు ఇప్పటికైనా స్పందించి కార్మికులకు మద్దతు తెలపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

పెన్షనర్ల మరణాలకు జగన్‌దే బాధ్యత

వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, నల్లజర్ల

రాజకీయ కుట్రతో పెన్షన్ దారుల మరణాలకు కారకుడైన సిఎం జగనే కారణమయ్యాడని, వెంటనే సిఎం పదవికి రాజీనామా చేయాలని టిడిపి అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రలతో ప్రజల ప్రాణాలు తీస్తూ జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాంన్నారు. నల్లజర్లలోని ప్రియాంక కన్వెన్షన్‌లో శుక్రవారం చంద్రబాబు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాయుడు మాట్లాడుతూ... "రాజకీయాల్లో చేసే మంచి పనులతో ఓట్లు అడగాలి, కానీ తప్పుడు ప్రచారం చేసి లబ్ధి పొందడం సరికాదు. వైసిపి డిఎన్ఎలోనే శవరాజకీయాలు ఉన్నాయి. తండ్రి చనిపోతే దాన్ని రాజకీయ లబ్ధికి వాడుకున్నారు. గత ఎన్నికల్లో బాబాయిని చంపి నెపం మాపై నెట్టి సానుభూతితో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో వద్ధులను చంపేసి రాజకీయం చేయాలని చూస్తున్నారు. ఈ దురుద్దేశంలో అధికారుల పాత్ర కూడా ఉంది. 1న ఇవ్వాల్సిన పెన్షన్ ఎందుకివ్వలేదు. ఓడిపోతామన్న భయంతోనే అప్పు తెచ్చిన డబ్బులను కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచి పెట్టారు. మార్చితో బడ్జెట్ ముగుస్తుంది...దీంతో ముందే నిధులు ఖాతా నుంచి తీసుకోవాలి. దీన్ని ముందే గమనించి డబ్బులు డ్రా చేసి పెన్షన్లు అందిస్తే ఇబ్బందులు ఉండవు. స్వార్థ రాజకీయాల కోసం ఖజానా ఖాళీ చేసి 1న ఇవ్వలేదు. ఏప్రిల్ 3న ఇస్తామని మార్చి 27న సర్క్యులర్ ఇచ్చారు. వాలంటీర్లను పెన్షన్ పంపిణీలో జోక్యం చేసుకోకూడదని మాత్రమే ఎలక్షన్ కమిషన్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప వాలంటీర్లు మాత్రమే పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ చెప్పింది. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇవ్వొద్దని ఎన్నికల కమిషన్ చెప్పలేదు. ఇన్నాళ్లూ మీటింగ్‌లకు రాకపోతే పథకాలు తొలగిస్తూ... బెదిరించారు. వాలంటీర్లు తటస్థంగా ఉండాలని మేము మొదటి నుండి కోరుతున్నాం. వాలంటీర్ వ్యవస్థకు మేము వ్యతిరేకం కాదు. మేము వచ్చిన తర్వాత కూడా వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. మంచి చదువున్న వారికి కెరీర్ బిల్డ్ చేస్తాం. మళ్లీ ఈ ప్రభుత్వం రావడం లేదు... రాజీనామా చేసిన వాలంటీర్లకు ఉద్యోగాలు రావు. మీ రాజకీయం కోసం వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. వాలంటీర్లపై కేసులు పెడితే ఉద్యోగాలు వస్తాయా.? నా హయాంలో పంచాయతీ, రెవెన్యూ అధికారులతో పెన్షన్లు పంపిణీ చేశాను' అని చెప్పారు. ఎన్టీఆర్ రూ.30లతో పెన్షన్ విధానాన్ని తెచ్చారు. తర్వాత నేను రూ.75 చేశా...2004లో రాజశేఖర్ రెడ్డి వచ్చి రూ.200 చేశారు. 2014లో నేను మళ్లీ వచ్చాక రూ.1000 ఒకేసారి పెంచాను. ఖర్చులు పెరిగాయని ఆలోచించి రూ.2 వేలు చేశాను. నువ్వు వచ్చాక ఇచ్చింది ఎంత అని చంద్రబాబు ప్రశ్నించారు. తాము మూడు నెలలకు పెంచిన పెన్షన్ రూ.3 వేలను రూ.4 వేలతో కలిపి ఇస్తామని హామీ ఇచ్చారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-రాజానగరం

మండలంలో 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నామవరంలో శుక్రవారం ఆయన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాజానగరం, కానవరం, తోకాడ, ముక్కినాడ, నరేంద్రపురం, నందరాడ, కలవచర్ల, సీతారాంపురం, వెలుగుబంద, పాలచర్ల, నామవరం, కొండగుంటూరు, సంపత్ నగరం, జి.ఎర్రంపాలెం, పాత తుంగపాడు, కొత్త తుంగపాడు గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేశామని చెప్పారు. తహశీల్దార్ షేక్ ఇమామ్ ఖాసిం, వ్యవసాయాధికారి అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎ తలారి సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-తాళ్లపూడి

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని పార్టీ కొవ్వూరు నియోజకవర్గ అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో తలారి శుక్రవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పలువురు దళిత మైనార్టీలు పార్టీలో చేరారు. ఎంఎల్ఎ తలారి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తలారి మాట్లాడుతూ రామన్న ఎన్నికల్లో వైసిపి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాళ్ల బాబూరావు, సర్పంచ్ యాళ్ల స్వప్న పాల్గొన్నారు.

పేపరు మిల్లు కార్మికులకు అండగా ఉద్యమం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వర రావు

ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం నిరంకుశ విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమామహేశ్వరరావు తెలిపారు కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పేపర్ మిల్ వద్ద కార్మిక సంఘాలతో మాట్లాడారు. కార్మికులు 72 గంటలుగా నిరవధిక సమ్మె చేస్తున్నా అధికారులు కనీసం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. కార్మికులకు వేతన ఒప్పందం చేయకుండా కోర్టులను సైతం అడ్డు పెట్టుకునే విధానం సరైంది కాదన్నారు. ఇటువంటి దుర్మార్గపు విధానం ఎల్లకాలం సాగదన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూ మిల్లులోని కార్మిక సంఘాలు వేతన ఒప్పందం కోసం గత 6 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నట్టు చెప్పారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను శాంతియుతంగా పరిష్కరించాల్సిన యాజమాన్యం కార్మిక సంఘాల గుర్తింపులనే రద్దు చేయాలనే కుట్ర చేసిందని గుర్తు చేశారు. ఫిబ్రవరి 26న సమ్మె నోటీసు ఇచ్చాయని తెలిపారు. కార్మికులు న్యాయబద్ధమైన 23 డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచిందన్నారు. 10 రోజుల తర్వాత చర్చలకు పిలిచిన యాజమాన్యం కార్మికుల డిమాండ్లపై కనీసం స్పందించలేదన్నారు. దీంతో ఈ నెల 2వ తేదీ నుంచి కార్మికులు చట్టబద్ధంగా సమ్మెకు వెళ్లారని చెప్పారు. ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు టి.మధు, ఐఎఫ్‌టియుసి కార్యదర్శి జోజి, ఐఎన్‌టియుసి నాయకులు మాధవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.రాజులోవ, ఎస్ఎస్.మూర్తి, జిల్లా నాయకులు బి.పవన్, కె.రాంబాబు పాల్గొన్నారు.

వైద్య సేవలపై సిహెచ్‌ఒలకు శిక్షణ

ప్రజాశక్తి-గోపాలపురం

ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని డిసి హెచ్ఎస్ సనత్ కుమారి అన్నారు. శుక్రవారం గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని హుకుంపేట, అన్నదవరపేట పిహెచ్సి పరిధిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది 50 మంది సిహెచ్‌ఒలకు శిక్షణ ఇచ్చారు. రెండు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో ముగింపు సందర్భంగా డిసిహెచ్ఎస్ సనత్‌కుమారి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన సంపూర్ణ ఆరోగ్యం, వైద్యం పట్ల జాగ్రత్తలను వివరించారు. కౌమార ఆరోగ్య మాడ్యూల్స్‌లో శిక్షణపై అవగాహన కల్పించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ సంధ్య, వైద్యులు నవీన్, రేష్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వర రావు

సెలవుల్లోనూ విద్యాసంస్థల నిర్వహణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరంలో పబ్లిక్ హాలిడే అయినా కొన్ని విద్యాసంస్థలు నడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా అన్నారు. శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పబ్లిక్ హాలిడే అయినా సెలవు ఇవ్వని విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు విశ్రాంతి లేకుండా చేయడం తగదన్నారు.

ఎన్నికల ప్రచారం కోసం 298 అనుమతులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సార్వత్రిక ఎన్నికల కోసం జిల్లాలో ప్రచారం కోసం వచ్చే అభ్యర్థనలను 48 గంటల్లో సింగిల్ విండో విధానం ద్వారా 298 దరఖాస్తులకు అనుమతులను జారీ చేశామని, అసంపూర్తిగా ఉన్న 48 దరఖాస్తులను తిరస్కరించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్ కోర్ సెల్ అధ్వర్యంలో సింగిల్ విండో విధానంలో సువిధలో వస్తున్న దరఖాస్తులను పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అనుమతులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. సక్రమంగా లేని వాటి విషయంలో తగిన సూచనలు చేస్తున్నట్టు చెప్పారు. సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి నిర్ధారణ చెయ్యడం, అవసరమైన ధ్రువపత్రాలు పరిశీలించి ఆ మేరకు అనుమతులను జారీ చేస్తున్నట్టు తెలిపారు. రాజకీయ పార్టీలు తప్పనిసరిగా అనుమతుల కోసం సూచనల మేరకు అవసరమైన పత్రాలు అందజేయాల్సి ఉంటుందన్నారు. వాటినీ ఎన్ కోర్ యాప్ ద్వారా అప్లోడ్ చెయ్యాల్సి ఉంటుంన్నారు.

జిల్లాలో నియోజకవర్గాల వారీగా అనపర్తిలో 21లో 15 ఆమోదం, 5 పరిశీలన, రాజానగరం 58 దరఖాస్తుల్లో 42 ఆమోదం, 15 తిరస్కరణ, ఒకటి పెండింగ్, రాజమండ్రి సిటీ 66 దరఖాస్తుల్లో 43 ఆమోదం, 14 తిరస్కరణ, 2 పరిశీలన, 7 పెండింగ్, రాజమండ్రి రూరల్‌లో 31 దరఖాస్తులు, 24 ఆమోదం, 1 తిరస్కరణ, 6 పరిశీలన, కొవ్వూరులో 38 దరఖాస్తుల్లో 33 ఆమోదం, 3 తిరస్కరణ, 1 పరిశీలన, 1 పెండింగ్, నిడదవోలులో 101 దరఖాస్తులు, 94 ఆమోదం, 7 పరిశీలన, గోపాలపురంలో 66 దరఖాస్తులు, 47 ఆమోదం, 7 తిరస్కరణ, 12 పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు.

వివిధ ప్రచారాల నిమిత్తం ప్రింటింగ్ ప్రెస్‌ల వారు కరపత్రాలు, ఇతర ప్రచురణల సమాచారం ప్రజా ప్రాతినిధ్యం చట్టం 1951 లోని ఆర్టికల్ 127 ఏ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రచురించిన కరపత్రాలు సంఖ్య, ప్రింటర్ పేరు, చిరునామాలో తదితర సమగ్ర సమాచారం ముద్రించడం, మూడు రోజులలో ఆర్‌ఒలకు నివేదికలు పంపించాలన్నారు. శాటిలైట్ ఛానళ్ళు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సినిమా థియేటర్లు, సోషల్ మీడియాలో ప్రదర్శించే వీడియోల ప్రసారాలకు సంబందించిన ముందస్తు అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు.

ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

ప్రజాశక్తి-కడియం

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, స్నేహ సంబంధాలు, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అన్నారు. కడియంలోని మస్జీద్ ఎ కౌసర్‌లో ముస్లిం సోదరులకు శుక్రవారం గిరిజాల బాబు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి వేణు పాల్గొని మాట్లాడారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు 20 ఏళ్ళగా ఇఫ్తార్ విందు ఇస్తున్న గిరజాల బాబు అభినందనీయుడని మంత్రి అన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గిరజాల వెంకట స్వామి నాయుడు, నక్కా రాజబాబు, షేక్ సలీం, షేక్ సర్కార్ బాషా, వట్టికూటి బుల్లిబాబు, శాఖ పట్టాభి, లావేటి రమేష్, ఆర్ఎస్ఎన్ మూర్తి, బండారు శ్రీనివాసు, షేక్ రహమతుల్లా పాల్గొన్నారు.

కడియంలో ప్రచారం చేస్తున్న గిడుగు రుద్రరాజు

ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ప్రజాశక్తి-కడియం

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు తెలిపారు. మండలంలోని కడియపులంకలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రత్యేక మోదా, విభజన హామీలు కానీ, పోలవరం లాంటి జాతీయ ప్రాజెక్టులు, యూనివర్సిటీలు, విద్యాసంస్థలు, ఆరోగ్య సంస్థలు మొదలైన ఎలాంటి హామీలనూ నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలు వైసిపి, టిడిపి కేంద్రం నుంచి ఏమీ సాధించలేక పోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తొమ్మిది గ్యారెంటీలను ఇచ్చిందని, వాటిలో ప్రధానమైనది ప్రత్యేక హోదా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసిసి ఎలక్షన్ అబ్జర్వర్ మనోజ్ చౌహాన్, పిసిసి వైస్ ప్రెసిడెంట్ కొత్తూరు శ్రీనివాస్, పిసిసి జనరల్ సెక్రటరీలు ముళ్ల మాధవ్, మార్టిన్ లూథర్, జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి, రాజమహేంద్రవరం రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జె.కిషోర్, తాడాల కొండ్రాజు, ఉలిశెట్టి సత్తిబాబు, జెటి రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలే వైసిపిని గెలిపిస్తాయి

ప్రజాశక్తి-గోకవరం

పేదలకు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే వైసిపిని గెలిపిస్తాయని వైసిపి జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రామ్‌జీ అన్నారు. శుక్రవారం గోకవరం మండలంలోని ఠాకూర్‌పాలెం, బావాజీపేట గ్రామాల్లో గడపగడపకు వెళ్లి సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్పర్సన్ దాసరి చినబాబు, వైసిపి ఎస్‌సి సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, ఎస్‌సి జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, వైస్ ఎంపిపి మడికి మైనర్ బాబు, సర్పంచ్ దొడ్డి వెంకటలక్ష్మి, నాగేశ్వరరావు, ఎంపిటిసి శివ దుర్గ బాబు, నున్నం రాంబాబు, నంగన రాంబాబు, కడలి శ్రీను, కామేశ్వరరావు, శేషు ఆది, బదిరెడ్డి రెడ్డయ్య, వీర్ల వెంకటేశ్వరరావు, హనుమంతు రెడ్డి, కొల్లపు అర్జున్ రావు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా ఆయనకు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టర్, అధికారులు

రాజమహేంద్రవరం రూరల్ మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడమే నిజమైన నివాళి అని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిఆర్ఒ జి.నర్సింహులు, విద్యార్థినులతో కలిసి జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి.సందీప్ పాల్గొన్నారు. **నిడదవోలు** సింగవరంలో ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు, చెట్టే రాజు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదిబాబు సింగవరం సొసైటీ అధ్యక్షులు పెన్మెత్స చందు, ముదునూరి జగదీష్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **తాళ్లపూడి** తహశీల్దారు సిహెచ్.శ్రీనివాసరావు రెవెన్యూ కార్యాలయం వద్ద ఘనంగా నివాళులర్పించారు. గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **రాజానగరం** నన్నయ యూనివర్సిటీలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి విసి ఆచార్య కె.పద్మరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య పి.సురేష్ వర్మ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర ఎం.గోపాలకృష్ణ పాల్గొన్నారు. **పెరవలి** జగజ్జీవన్ రామ్ విగ్రహానికి వైసిపి నాయకులు గంగోలు మణి బాబు, నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

లారీ కార్మికుల చర్చలు విజయవంతం

దేవరపల్లి : దుద్దుకూరులో 13 రోజులుగా వేతనాలు పెంచాలని లారీ కార్మికులు చేపట్టిన సమ్మె ఫలించిందని ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ తెలిపారు గతంలో డ్రైవర్లకు చెల్లిస్తున్న నెల జీతాలపై రూ.వేలు పెంచి ఇచ్చేందుకు, రోజువారీ బేటాలపై రూ.20 పెంచేందుకు సంవత్సరం పాటు పని చేసిన కార్మికులకు ఒక నెల జీతం బోనస్, మూడేళ్లు ఒకే యజమాని దగ్గర పని చేసిన కార్మికులకు ఒక నెల వేతనం సర్వీస్‌గా ఇచ్చేందుకు యజమానులు అంగీకరించారు. ఆకాష్, ఏడుకొండలు, పి.బాజీ, ఎస్‌కె.షఫీ, యు.రాజు, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, ఐఎఫ్‌టియు నాయకులు నాగేశ్వరరావు, ఐఎన్‌టియుసి నాయకులు దుర్గారావు, యజమానుల తరపు ఎస్‌కె.బాజీ, పెనుగొండ రాజు, పోసిపల్లి నాగరాజు, శివన్నారాయణ, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రాజీనామా

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

టిఎన్ఎస్ఎఫ్‌కు రాజీనామా చేస్తున్నట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అజయ్ రత్నాకర్ తెలిపారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. టిడిపి రాజమండ్రి రూరల్‌లో కుల రాజకీయాలు చేస్తూ పొమ్మనకుండా పొగపెడుతున్నారని, అదీ కూడా రూరల్‌కు చెందిన ఒక కుల పెద్ద చెప్పినట్టే జరుగుతోందన్నారు. ఇన్నేళ్లుగా విద్యార్థుల పక్షాన చేసిన పోరాటాలు గొప్ప అనుభూతిని ఇచ్చాయన్నారు. రాష్ట్ర విద్యార్థి నాయకులు ప్రణవ్ సారథ్యంలో అనేక విద్యార్థి పోరాటాల్లో, కార్యక్రమాల్లో భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి కోటరీ పొమ్మనకుండా పొగపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. కులాన్ని దూషించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాయి నరేష్, వినయ్, రంజిత్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్ స్తంభాన్ని ఢీ కొని ఒకరి మృతి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

మోటారు బైక్ పై వెళ్తూ అడ్డు వచ్చిన గేదెను తప్పించబోయి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందాడు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి ముమ్మిడివరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేదునూరు కు చెందిన నక్కా శ్రీనివాస్, పుల్లేటికుర్రు రామాలయం పేటకు చెందిన నక్కా శ్రీరామ్ అమలాపురం గడియార స్తంభం ప్రాంతంలోని అపోలో ఫార్మసీలో పని చేస్తున్నారు. ఇద్దరు శుక్రవారం కాకినాడ లోని ప్రధాన కార్యాలయానికి బైకుపై వెళ్లి తిరిగి వస్తున్నారు. అయితే ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బొండాయి కోడు ప్రాంతంలోని పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారి 216పై అడ్డు వచ్చిన గేదెను తప్పించబోయి వీరి బైక్‌తో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టారు. దీనితో బైక్ నడుపుతున్న శ్రీనివాస్ కు తీవ్రగాయలు అయ్యాయి. అతనిని స్థానిక ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెనుక కూర్చున్న శ్రీరామ్ ప్రమాద స్థలంలోనే మతి చెందాడు. మతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎస్ఐ డి.సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపిటిసి మృతి

ప్రజాశక్తి - కాజులూరు

ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో ఎంపిటిసి మాజీ సభ్యులు ముడికి నాగేశ్వరరావు (70) మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. ముడికి నాగేశ్వరరావు కాజులూరు నుంచి తిప్పరాజు పాలెంకు బైక్‌పై వెళ్తున్నాడు. ఇదే సమయంలో కాజులూరు వైపు బైకుపై వస్తున్న యువకులు వేగంగా వచ్చి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు కిందపడి గాయపడ్డారు. వెంటనే స్థానికులు ఆయన్ని రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తులసీరామ్ తెలిపారు. 2014 నుంచి 19 వరకు ఆయన తిప్పరాజుపాలెం, చేదువాడ ఎంపిటిసి సభ్యునిగా ఉన్నారు. నాగేశ్వరరావు మృతి పట్ల రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, వైసిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్, జడ్‌పిటిసి సభ్యులు వనుము వెంకటసుబ్బారావు, ఎంపిపి మాత భారతి, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -మండపేట

మండలంలోని ఏడిదలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏడిద బల్లగేటు సెంటర్‌లో లారీ ఢీకొని చేతిపై నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. స్థానికులు 108కి సమాచారం అందించగా క్షతగాత్రుడిని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ తీసుకెళ్లారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియాల్సి వుంది.

కడియంలో 94 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-కడియం

మండలవ్యాప్తంగా 93.71 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ జి.రాజ్ మనోజ్ తెలిపారు. మండలంలోని 27 సచివాలయాల పరిధిలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ, చేనేత, కల్లుగీత, ఒంటరి మహిళ, డయాలసిస్ తదితర పింఛన్లు 12,220 ఉన్నాయని వాటిలో శుక్రవారం నాటికి 11,455 పింఛన్లు పంపిణీ చేశామన్నారు. శుక్రవారం సెలవు రోజు అయినప్పటికీ ఎంపిడిఒ రాజ్ మనోజ్ సూచనలతో అన్ని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పింఛన్లు పంపిణీ కొనసాగించారు. సచివాలయం వద్ద శుక్రవారం ఒక వెల్ఫేర్ అసిస్టెంట్‌ను ఉంచి మిగిలిన ఉద్యోగులను ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసేలా ఏర్పాటు చేశారు. దీంతో సకాలంలో ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ఈ నెలలో పింఛను సొమ్ములు ఇవ్వడానికి బ్యాంకులు వద్ద జాప్యం జరిగినప్పటికీ పింఛను ప్రక్రియను సక్రమంగా చేపట్టి జిల్లాలో కడియం మండలం ముందంజలో ఉండటానికి కృషి చేసిన పంచాయతీ కార్యదర్శులను, సచివాలయ ఉద్యోగులను ఎంపిడిఒ రాజ్ మనోజ్ అభినందించారు.

ఆదెమ్మ దిబ్బ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆదెమ్మదిబ్బ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని రాజమండ్రి ఎంపీ, వైసిపి సిటీ ఎంఎల్ఎ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ హామీ ఇచ్చారు. శుక్రవారం నగరంలోని 36వ వార్డు లలితా జూవెలర్స్ సాయిబాబా ఆలయం వద్ద నుంచి ఆయన వార్డు పర్యటన ప్రారంభించారు. అంతకు ముందు ఆదెమ్మ దిబ్బ వాంబే గృహాలు తదితర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రజల సమస్యలు, ఈ ప్రాంత సమస్యలు స్వయంగా చూసినప్పుడు రాజమండ్రి నగరాన్ని గత పాలకులు ఎంత నిర్లక్ష్యంగా వదిలేశారో, ప్రజలకు ఎంత అన్యాయం చేశారో ఎవరికైనా అర్థం అవుతుందన్నారు. ఈ వాంబే గహాలు కట్టించి సుమారు రెండు పుష్కరాల కాలం పైమాటేనని, అప్పట్నుంచీ ఈ ప్రాంతానికి నాయకులు కేవలం ఓట్ల కోసం తప్పిస్తే, సమస్యలు పరిష్కరించడానికి సమయమే లేదన్నట్లు వ్యవహరించడం దురదృష్టకరం అన్నారు. అడుగుగునా ఇక్కడ సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. రాజమండ్రి మేయర్లుగా, ఎంఎల్ఎలుగా పదవులు పొందిన టిడిపి నేతలు ఏమి అభివద్ధి చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఒకే కుటుంబంలో ముగ్గురు 16 ఏళ్ల పాటు అధికారంలో ఉండినగరాన్ని ఎంత భ్రష్టు పట్టించారో చెప్పడానికి ఈ ఆదెమ్మ దిబ్బ ప్రాంతం, జీర్ణావస్థకు చేరుకున్న వాంబే గృహాలే సాక్ష్యంగా నిలుస్తాయన్నారు. తాను ఎంఎల్ఎ అవ్వగానే ఈ ఆదెమ్మ దిబ్బ ప్రాంతాన్ని దత్తత తీసుకుని, తీర్చిదిద్దుతానని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నుంచి వైసిపిలో చేరారు. వీరందరికీ ఎంపీ భరత్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నగర వైసిపి అధ్యక్షుడు అడపా శ్రీహరి, పాలిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆశపు రామలింగేశ్వరరావు కన్నుమూత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, ఎపి పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ ఛైర్మన్ ఆశపు రామలింగేశ్వరరావు శుక్రవారం ఉదయం 10 గంటలకు జర్మనీలోని ఆయన కుమార్తె ఇంటి వద్ద గుండెపోటుతో మరణించారు. రామలింగేశ్వరరావుకు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం, స్వాతంత్ర్య సమరయోధుడు పడాల రామారావుతో విడదీయరాని అనుబంధం ఉంది. అల్లూరి సీతారామరాజు సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం గోదావరి గట్టున ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని ఆయన ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా ఉండగా ఆవిష్కరించారు. జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గత సంవత్సరం రాజమహేంద్రవరంలో జాంపేట శ్రీఉమా రామలింగేశ్వరస్వామి కళ్యాణ మండపంలో జరిగిన పడాల రామారావు శత జయంతోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ, ఎపి అభ్యుదయ రచయితల సంఘం శతజయంతోత్సవాల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన ఆకస్మికంగా మరణించడంపట్ల జాతీయ అల్లూరి సీతారామరాజు సంఘం, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు ఘనంగా నివాళులు అర్పించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పెద బ్రహ్మదేవం గ్రామంలో శ్రీ శారద రామకృష్ణ సేవాసమితిలో శనివారం విశ్వ మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం నిర్వహిం చనున్నట్లు సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఫిట్స్, చిన్నపిల్లల్లో మందబుద్ధి, మాటలు లేకపోవడం, మానసిక సమస్యలు, ఆస్తమా, బ్రెయిన్ సమస్యలు, పక్ష వాతం, ఎన్నో సంవత్సరాలుగా నిద్ర పట్టక పోవ డం, కీళ్లవాతం, హార్ట్ సమస్యలు, పైల్స్, ఫిస్టులా, సోరియాసిస్, డెంగ్యూ ఫీవర్స్, మరియు స్త్రీలలో వచ్చే అన్ని రకాల గైనిక్ అనారోగ్య సమస్యలకు ఉచితంగా వైద్య సేవలందించడం జరుగుతుం దన్నారు. అవసరమైన వారికి ఉచితంగా హోమి యోపతి మందులు అందిస్తా మని వివరించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెఎన్‌ఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం. - D.no:6-7-21/8, first floor, Sai Complex, Opp.Viveka Junior College, Balaji Road,Tuni

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-04-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1316.09 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, Opp.Zed Labs, R.R.Peta, Eluru. నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వేంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road, , Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager, p.hemanth kumar 8074656196

జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్‌పి శ్రీధర్, ఎస్ఇబి ఎస్‌పి ఎన్.ఖాదర్‌బాషా ఆదేశాల మేరకు పోలీసులు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా తనిఖీలు, పేకాటస్థావరాలు, సారా కేంద్రాలపై దాడులు నిర్వహించారు. కొత్తపేట సబ్-డివిజన్‌లోని ఆలమూరు, పి.గన్నవరం పోలీసు స్టేషన్ల పరిధిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.13,850 నగదు, ఆరు బైకులను స్వాధీనం చేసుకున్నారు. రెండు కేసులను నమోదు చేశారు. జొన్నాడ చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఎటువంటి బిల్లులు లేని రూ.1,98,500 నగదును సీజ్ చేశారు. అమలాపురం, ఆలమూరు, కొత్తపేట, ముమ్మిడివరం, రాజోలు, రామచంద్రాపురంలో సెబ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 8 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 365 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్, 24 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్, 25 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 7 కేసులను నమోదు చేశారు.

మలకపల్లిలో పేదలకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి -తాళ్లపూడి

పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న సభ్యులు

జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా మలకపల్లి గ్రామంలో మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 20 పేద కుటుంబాలకు ఒక కుటుంబానికి 15 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మల్లిపూడి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు, కుంటముక్కల కేశవ నారాయణ, మద్దిపాటి ప్రకాశరావు, జి.సూర్యారావు, కె.గణేష్ పాల్గొన్నారు.

పిల్లలను బాధ్యతాయుతంగా పెంచాలి

ప్రజాశక్తి - గండేపల్లి

పిల్లలు ఉన్నత స్థాయి కి వెళ్లాలంటే తల్లిదండ్రులు చిన్న నాటి నుంచి పిల్లలను బాధ్యతా యుతంగా పెంచాలని శాంతి నికేతన్ విద్యాసంస్థల అధినేత ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ గీతం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 28వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కెహెచ్.నాయక్, శాంతినికేతన్ విద్యాసంస్థల ఛైర్మన్ ప్రవీణ్‌కుమార్, ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత ఉండవల్లి పద్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాల ద్వారా వెలికి తీయవచ్చని అన్నారు. సుదీర్ఘ కాలంపాటు ఎన్నో వందల విద్యార్థులను తీర్చిదిద్ది పాఠశాల ఉన్నతికి కృషి చేసిన కరస్పాండెంట్ వివిఎస్‌పి.చౌదరిని అభినందించారు.

వృత్తి నైపుణ్యంపై శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆధునిక భవన నిర్మాణాలకు సంబంధించి ఎలక్ట్రీషియన్స్ ఎప్పటికప్పుడు వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని ఇంటర్నేషనల్ కాపర్ కౌన్సిల్ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనం లో మండల ప్రయివేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవా ధ్యక్షులు చింతల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతులలో ఆయన మాట్లా డారు. పెద్ద పెద్ద భవంతులు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్లు నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఎలక్ట్రికల్ కార్మికుడు ఆధునిక నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన ఎలక్ట్రీషియన్స్‌కు ఆయన సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో బుడతా సుధాకర్, నాలం శ్రీనివాసరావు, లంక చంటి, కందిరెల్ల దుర్గాప్రసాద్, బైలపూడి రాంబాబు పాల్గొన్నారు.

పత్రిక సవరణ ప్రకటన

ది.వి. 05-04-2024వ తేదీన ఇచ్చిన ప్రకటనలో **O.S. 88/2019** కి బదులు O.S. 214/2015 గా ముద్రణ జరిగినది. సదరు ప్రకటనలో O.S. 214/2015 కి బదులు **O.S. 88/2019** గా భావించాలి అని ఈ సవరణ ప్రకటన ద్వారా ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయుచున్నాము.

V.GOPALA RAO
Cell: 9849146692
B.V.V.S.KAMESWARA RAO
Advocates, Ratnampeta Ramachandrapuram
రామచంద్రాపురం
ది.04-04-2024

లింకు దస్తావేజులు పడిపోయినవి

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, జి.మేడపాడు గ్రామం, కచేరి వీధి, డోర్ నెం. 5-110 కు చెందిన ఆచంట రాంబాబు (లేటు) గారి భార్య ఆచంట సుజాతకు చెందిన కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, జి.మేడపాడు గ్రామంలో సర్వే నెం. 272/19లో 501 చదరపు గజాలు స్థలంనకు చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులు 1) 3172/2002, 2) 4125/2015, 3) 4353/2015 లు ది. 05-03-2024 నాడు సామర్లకోటలో జిరాక్సు తీయించుకొనుటకు వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాను.

ఆచంట సుజాత, W/o. రాంబాబు (లేటు)
డోర్ నెం. 5-110, కచేరి వీధి, జి.మేడపాడు
సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా
సెల్: 7013384245

CONDITIONAL NOTICE TO RESPONDENT FOR FURNISHING SECURITY

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తాడేపల్లిగూడెం

I.A. No. 1186/2023, O.S. No. 48/2023

Between:
1. ఉన్నమట్ల రమేష్‌బాబు -పిటీషనర్/వాది
మరియు
1. తళంశెట్టి ఆదినారాయణ -రెస్పాండెంట్/ ప్రతివాది

టు:
రెస్పాండెంట్/ ప్రతివాది: తళంశెట్టి ఆదినారాయణ, తండ్రి: సూర్యారావు, నివాసం: చిపూరగూడెం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా.

మీ పై శ్రీ కోర్టు వారు Conditional Atachment జారీ చేసిరి. మీకు ఎన్నిసారు నోటీసులు పంపించుచున్నప్పటికీ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలు పరుచుటకు ఉత్తర్వులు ఇచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ప్రకటన వెలువడిన 48 గంటలలో Suit Amount రూ. 27,15,733/-లు Suit మొత్తమునకు ఇవ్వవలసినదిగా, అట్లు ఇవ్వనిచో పిటిషన్ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని జప్తు చేయుదమని ఇందు మూలముగా మీకు తెలియపర్చడమైనది.

వాయిదా తేది: 06-4-2024

వి.ఆర్.వి.ప్రసాద్
అడ్వకేట్, కొవ్వూరు
స్థలం: కొవ్వూరు
తేది: 05-4-2024
సెల్: 9182654902

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. 226/2023

Between:
పెంకే రామకృష్ణ ...వాది
మరియు
పెంకే సూర్యకాంతం వగైరాలు ...ప్రతివాదులు

టు:
2వ ప్రతివాది :
పెంకే కృష్ణవేణి, W/o. (లేటు) ప్రభాకరరావు, డో.నెం. 2-304, ఇంటి నెం. 10, శ్రీ సాయిరామ్ రెసిడెన్సీ, టి.వి.ఎస్. షోరూం, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావా ఓ.ఎస్. 226/2023 నందు శ్రీ కోర్టువారు 2వ ప్రతివాదికి ఎన్నిపర్యాయములు సమన్లు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పి పంపించి వేయుచున్నందున ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా శ్రీ పై కోర్టువారు జారీ చేసిన నోటీసు ప్రకారంగా 2వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 22-04-2024 సం॥రం** తేదీన వాయిదా ఉన్నది. **ది. 22-04-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది కృతంగా గానీ హాజరు కావలెను. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //
రెడ్డిపల్లి సీతన్న
కడిమిశెట్టి నారాయణరెడ్డి, అడ్వకేట్స్
పిఠాపురం.
పిఠాపురం
ది.05-04-2024
సెల్: 9848562162

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 284/2023 in O.S. 226/2023

Between:
పెంకే రామకృష్ణ ...పిటీషనర్ / వాది
మరియు
పెంకే సూర్యకాంతం వగైరాలు ...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు:
2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాది :
పెంకే కృష్ణవేణి, W/o. (లేటు) ప్రభాకరరావు, డో.నెం. 2-304, ఇంటి నెం. 10, శ్రీ సాయిరామ్ రెసిడెన్సీ, టి.వి.ఎస్. షోరూం, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటీషన్ ఐ.ఎ. 284/2023 నందు శ్రీ కోర్టువారు 2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాదికి ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పి పంపించి వేయుచున్నందున ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా శ్రీ పై కోర్టువారు జారీ చేసిన నోటీసు ప్రకారంగా 2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 22-04-2024 సం॥రం** తేదీన వాయిదా ఉన్నది. **ది. 22-04-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది కృతంగా గానీ హాజరు కావలెను. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //
రెడ్డిపల్లి సీతన్న
కడిమిశెట్టి నారాయణరెడ్డి, అడ్వకేట్స్
పిఠాపురం.
పిఠాపురం
ది.05-04-2024
సెల్: 9848562162

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

ఏలేశ్వరం : ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వరుపుల రాజా తనయుడు వరుపుల సాయి తర్షిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి రాజా నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారని గుర్తు చేశారు. మా అమ్మ సత్యప్రభ మా కుటుంబ సభ్యులందరూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతి కార్యాలయం - మామిడికుదురు

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

ఠి.క. నెం./2024 తేది.05-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 10-4-2024 బుధవారం ఉదయం 10 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	500/-
2	2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- గౌస్ మొహిద్దీన్ (బాబు)
సర్పంచ్, గ్రామపంచాయతి, మామిడికుదురు

సం/- పి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి, మామిడికుదురు

గ్రామపంచాయతి కార్యాలయం - గోగన్నమఠం

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

ఠి.క. నెం./2024 తేది.06-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గోగన్నమఠం గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 12-4-2024 శుక్రవారం ఉదయం 11 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	500/-
2	2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి అల్లు విజయలక్ష్మి సురేష్‌బాబు
సర్పంచ్, గ్రామపంచాయతి, గోగన్నమఠం

సం/- పి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గోగన్నమఠం

గ్రామపంచాయతి కార్యాలయం - నగరం

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

ఠి.క. నెం./2024 తేది.05-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, నగరం గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 10-4-2024 బుధవారం మధ్యాహ్నం 2 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	500/-
2	2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి జాలెం రమణకుమారి
సర్పంచ్, గ్రామపంచాయతి, నగరం

సం/- పి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి, నగరం

గ్రామపంచాయతి కార్యాలయం - గెద్దాడ

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

టెండరు ప్రకటన

ఠి.క. నెం./2024 తేది.06-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గెద్దాడ గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 12-4-2024 శుక్రవారం మధ్యాహ్నం 2 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా	500/-
2	2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి	500/-
3	2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా	500/-
4	2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు	500/-

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి గుబ్బల గీతా భవాని నాగరాజు
సర్పంచ్, గ్రామపంచాయతి, గెద్దాడ

సం/- పి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గెద్దాడ



ప్రకటన

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : పిఠాపురం
I.A. No. 106/2023
O.S. No. 53/2023

Between:
గురవాని నానాజీ ...పిటీషనరు / వాది
మరియు
గొర్రెల మంగబాబు ...రెస్పాండెంట్ / ప్రతివాది

రెస్పాండెంట్ / ప్రతివాది :
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 42 సం॥లు, డో.నెం. 6-1-123, మారెమ్మతల్లి గుడి దగ్గర, మిరపకాయల వీధి, పిఠాపురం, పిఠాపురం పి.జె.సి.జె.సి. పరిధి

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్ / ప్రతివాది అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 16-04-2024** తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాను మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ది. 16-04-2024వ సం॥రం తేదీని ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా : 16-04-2024

మేరుగు రాజారావు
సి.హెచ్. రమణి, అడ్వకేట్స్
పిఠాపురం.
పిఠాపురం.
ది.03-04-2024
సెల్: 94405 22671

ప్రకటన

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : పిఠాపురం
O.S. No. 53/2023

Between:
గురవాని నానాజీ ...వాది
మరియు
గొర్రెల మంగబాబు ...ప్రతివాది

ప్రతివాది :
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 42 సం॥లు, డో.నెం. 6-1-123, మారెమ్మతల్లి గుడి దగ్గర, మిరపకాయల వీధి, పిఠాపురం, పిఠాపురం పి.జె.సి.జె.సి. పరిధి

పై నెంబరు దావా నందు ప్రతివాది అయిన మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీకు సమన్లు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 16-04-2024** తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాను మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ది. 16-04-2024వ సం॥రం తేదీని ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా : 16-04-2024

మేరుగు రాజారావు
సి.హెచ్. రమణి, అడ్వకేట్స్
పిఠాపురం.
పిఠాపురం.
ది.03-04-2024
సెల్: 94405 22671

మహారాజశ్రీ పెద్దాపురం 7వ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 121/2015

బిట్వీన్:
శ్రీమతి చిన్నం వెంకటలక్ష్మి మరియు మరియొకరు -వాదులు
మరియు
M/s. ఆంధ్రాబ్యాంకు (A Banking Company) రిప్రజెంటెడ్ ఇట్స్ ఛైర్మన్, హైదరాబాదు మరియు ఇతరులు -ప్రతివాదులు

To:
D-5: కర్రి వెంకట కృష్ణారెడ్డి, తండ్రి: తిరపారెడ్డి, డోరు నెం. 3-25, సర్పవరం, కాకినాడ.

పై నెంబరు దావా నందు 5వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు పుచ్చుకొనక ఎవాయిడ్ చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు మేరకు ఈ పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, పై దావాలో 5వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 16-4-2024 వాయిదా అయివున్నది. అందువలన మీరు **ది. 16-4-2024వ తేదీ ఉదయం 10 గం॥ 30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై మీరు స్వయముగా గాని, మీ అడ్వకేట్ ద్వారా గాని మీ అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేని యెడల మిమ్ములను Exparte చేసి మీ పరోక్షమున పై దావా తీర్మానము చేయబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

ఇ.మురళీ శ్రీధరబాబు
(ఇ.యమ్.యస్.బాబు)
అడ్వకేట్, 74-7-34, సూర్యోదయ టవర్స్, గాంధీపురం రాజమహేంద్రవరం
రాజమహేంద్రవరం
05-4-24

In the Court of the 4th Additional District Judge at Kakinada

I.A. No. 729/2022
I.A. No. 728/2022
I.A. No. 83/2022 in
O.S. No. 274/2018

Between:
Yalla Veera Venkata Ramana and others ...*Petitioners/ Plaintiffs*
AND
Yalla Venkatachalam and Others ...*Respondents*

To: **Respondents/ Proposed Parties Legal Heairs:**

R-13: Yalla Ganga Bhavani, W/o. (late) Venkata Balaji, Hindu, aged 41 years, R/o. D.No. 32-3-4, Yalla vari Street, Kakinada.

R-14: Yalla Lovaraju Naidu, S/o. (late) Venkata Balaji, Hindu, aged 21 years, R/o. D.No. 32-3-4, Yalla vari Street, Kakinada.

R-15: Yalla Venkatachalam, S/o. (late) Venkata Balaji, Hindu, aged 20 years, R/o. D.No. 32-3-4, Yalla vari Street, Kakinada.

(The proposed 13 to 15 are the proposed legal heirs of the deceased 2nd Defendant) ...*Respondents*

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన Yalla Venkata Balaji గారు చనిపోయినందున వారి వారసులు అయిన 13 to 15 రెస్పాండెంట్స్‌ను దావాలో ప్రతివాదులుగా చేర్చుట కొరకు పై నెంబరు పిటీషను దాఖలు చేసి I.A. 729/2022, I.A. 728/2022, I.A. No. 83/2022 లలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 18-4-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటీషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.వి.ఎస్.వి.లక్ష్మాజిరావు
అడ్వకేట్, కాకినాడ
సెల్: 9866211196